శ్రీమత్ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య భగవత్పాద కృత

# ఆత్మబోధ

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ.
Ph: 8096024731

శ్రీమత్ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య భగవత్పాద

కృత

# ఆత్మబోధ

తెలుగు చేత: నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184**

జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ.Ph: 8096024731

శ్రీమత్ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య భగవత్పాద కృత

# ఆత్మబోధ

తెలుగు చేత: నారాయణ

మొదటి ముద్రణ: మే, **2024**

అమూల్యము

డి.టి.పి: కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – 505184.

జిలా: పెద్దపల్లి, తెలంగాణ. Ph: 8096024731

**E-mail: srssadan@gmail.com**

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, H.NO: 4-6-143/144,

తిలక్ రోడ్, కరీంనగర్ – 505001. తెలంగాణ.

# ఆత్మ బోధ

(బరోడా 1986)

అద్వైత వేదాంత జ్ఞానాన్ని బోధించే గ్రంథాలు వివేకచూడామణి, ఆత్మ పూజ, ఉపదేశ సహస్రి, ఆత్మబోధ, అపరోక్షానుభూతి, అద్వైతానుభూతి, వేదాంత డిండిమము, తత్త్వబోధ మొదలైనవి.

ఆత్మబోధ ఒక ప్రకరణ గ్రంథము. సులభమైన శైలిలో అనేక ఉపమాన దృష్టాంతములలో నిండి స్పష్టంగా వేదాంతాన్ని బోధించేది ఆత్మబోధ.

తపస్సు వైపు జీవితాన్ని మళ్ళించి, శాంతమయులు వీతరాగులు ఐన ముముక్షువుల కొరకు ఈ గ్రంథం వ్రాస్తున్నానని ఆచార్యుల వారు మొదట్లోనే అన్నారు.

వంట సిద్ధం కావటానికి అగ్ని ఎలా అవసరమో మోక్ష సిద్ధి కొరకు జ్ఞానబోధ అలా అవసరమని అంటుంది ఆత్మబోధ.

దిక్కు, దేశము, కాలము, పరిస్థితులకు అతీతమైన ఆత్మ తీర్థాన్ని ఈ ఆత్మబోధలో దర్శించి తరించుదాము.

ఓం

# ఆత్మబోధ

(బరోడా – ఏప్రిల్, 1986)

గురు చిన్మయకు మ్రొక్కెద బ్రహ్మజ్ఞానమ్ము యనుచు
గురు వేదవ్యాసునకు మ్రొక్కెద హరి రూపమ్ము యనుచు
గురు శంకరునకు మ్రొక్కెద శివతత్త్వమ్ము యనుచు
ఈ త్రిమూర్తులకు మ్రొక్కి చేతు తెలుగునాత్మ బోధ

ఓం

# ఆత్మబోధః

1. తపోభిః క్షీణపాపానాం
శాంతానాం వీతరాగిణాం.
ముముక్షూణామపేక్ష్యోఽయం
ఆత్మబోధో విధీయతే .. 1..

2. బోధోఽన్యసాధనేభ్యో హి
సాక్షాద్  మోక్షైకసాధనమ్.
పాకస్య వహ్నివజ్జ్ఞానం వినా
మోక్షో న సిధ్యతి .. 2..

3. అవిరోధితయా కర్మ
నావిద్యాం వినివర్తయేత్.
విద్యాఽవిద్యాం నిహంత్యేవ
తేజస్తిమిరసంఘవత్ .. 3..

4. పరిచ్ఛిన్న ఇవాజ్ఞానాత్
త్తన్నాశే సతి కేవలః.
స్వయం ప్రకాశతే హ్యాత్మా
మేఘాపాయేంఽశుమానివ .. 4..

5. అజ్ఞానకలుషం జీవం జ్ఞాన
అభ్యాసాద్వినిర్మలమ్.
కృత్వా జ్ఞానం స్వయం నశ్యేద్
జలం కతకరేణువత్ .. 5..

1. తపమువల్ల క్షీణ పాపులైన వారి కొరకు
శాంతులు వీతరాగులుయైన వారి కొరకు
ముముక్షువు లపేక్షించదగిన యట్టి
ఆత్మ బోధ విదీయము చేయబడియె.

2. బోధయదె సాధనమ్ములందు
సాక్షాత్ మొక్షైక సాధనమ్ము
పాకమ్ము కొరకు యగ్నియట్లు
జ్ఞానమ్ము లేక మోక్షసిద్ధి లేదు.

3. విరోధమ్ము కర్మకాదు కనుక
అవిద్యనది తీసివేయలేదు
విద్య యవిద్యను మాపివేయు
వెలుగు చీకటిని మాపినట్లు.

4. పరిచ్ఛిన్న మనిపించు యజ్ఞానమ్ము వల్ల
అది పూర్తి నాశనమ్ముయైన యపుడె
స్వయం ప్రకాశమగుచుండు నాత్మ
మేఘము వీడిన యంశుమానుబోలె.

5. అజ్ఞాన కలుషమ్ము జీవమదియు
జ్ఞానాభ్యాసము స్వచ్ఛమ్ము చేయు
చేసి నశించు జ్ఞానమ్ము స్వయము
నీటి యందు కతక రేణు విధము.

6. సంసారః స్వప్నతుల్యో హి
రాగద్వేషాదిసంకులః.
స్వకాలే సత్యవద్భాతి
ప్రబోధే సత్యసద్భవేత్ .. 6..

7. తావత్సత్యం జగద్భాతి
శుక్తికారజతం యథా.
యావన్న జ్ఞాయతే బ్రహ్మ
సర్వాధిష్ఠానమద్వయం .. 7..

8. ఉపాదానేఽఖిలాధారే
జగంతి పరమేశ్వరే.
సర్గస్థితిలయాన్ యాంతి
బుద్బుదానీవ వారిణి .. 8..

9. సచ్చిదాత్మన్యనుస్యూతే
నిత్యే విష్ణౌ ప్రకల్పితాః.
వ్యక్తయో వివిధాః సర్వా
హాటకే కటకాదివత్ .. 9..

10. యథాకాశో హృషీకేశో
నానోపాధిగతో విభుః.
తద్భేదాద్భిన్నవద్భాతి
తన్నాశే కేవలో భవేత్ .. 10..

11. నానోపాధివశాదేవ
జాతివర్ణాశ్రమాదయః.
ఆత్మన్యారోపితాస్తోయే
రసవర్ణాది భేదవత్ .. 11..

6. సంసారమ్ము కలవంటిదదియ
రాగద్వేషముల కలుపుగోలు
తన కాలమున సత్యమనిపించు
అసత్యము మెలకువయైనపుడు.

7. శుక్తికముపై కన్పించు వెండిబోలె
అంతవరకు జగము సత్యమనిపించు
ఎంతవరకు దెలయబడదు ఆత్మ
అధిష్ఠానమన్నింట కద్వయము.

8. మూలమ్ము మరియు అఖిలాధారమ్ము
పరమేశ్వరునందు జగములుండు
పుట్టియుండి కలసి పోవుచుండు
బుద్బుదంబులు నీటియందు రీతి.

9. సచ్చిదాత్మ నిత్య మన్నింట నుండు
విష్ణువు నుండి యన్ని కల్పితంబు
వివిధములగుచు యన్ని కానబడును
బంగారు నందుండి నగలన్ని విధము.

10. ఆకాశము హృషీకేశమ్ము బోలి
వివిధోపాధులందుండు విభువు
వాని భేదముల వల్ల వేరనిపించు
అవి నాశమైన కేవలమ్మగును.

11. వేరు పాత్రల యందుండుగాన
రకము రంగు రూపు వేరుయుండు
ఆత్మను చేరు పై మెరుగు లవియ
నీరును చేరు రుచి రంగు బోలి.

12. పంచీకృతమహాభూత
సంభవం కర్మసంచితమ్.
శరీరం సుఖదుఃఖానాం
భోగాయతనముచ్యతే .. 12..

12. పంచీకృత మహాభూతముల యందు
సంభవమ్ము మరి కర్మ సంచితమ్ము
శరీరము సుఖ దుఃఖముల యొక్క
భోగాయతన మనబడియె నదియ.

13. పంచప్రాణమనోబుద్ధి
దశేంద్రియసమన్వితమ్.
అపంచీకృతభూతోత్థం
సూక్ష్మాంగం భోగసాధనం .. 13..

13. ప్రాణంబులైదు మనము బుద్ధి
పది ఇంద్రియముల కలుపుగోలు
పంచీకృతము కాని భూతముల కల్గు
సూక్ష్మాంగమది భోగ సాధనమ్ము.

14. అనాద్యవిద్యాఽనిర్వాచ్యా
కారణోపాధిరుచ్యతే.
ఉపాధిత్రితయాదన్యమ్
ఆత్మానమవధారయేత్ .. 14..

14. అవిద్య యనాది యది తెలియబడదు
కారణోపాది యనుచుయంద్రు దాని
మూడు యుపాధులకన్న వేరైన దేది
అది ఆత్మయని తెలుపవలయు.

15. పంచకోశాదియోగేన
తత్తన్మయ ఇవ స్థితః.
శుద్ధాత్మా నీలవస్త్రాది
యోగేన స్ఫటికో యథా .. 15..

15. పంచ కోశముల యోగమ్ము వలన
వాని వలె కన్పించు శుద్ధ యాత్మ
రంగు వస్తువుల యోగమ్ము వలన
స్పటికమ్ము రంగున కన్పించు రీతి.

16. వపుస్తుషాదిభిః కోశైః
యుక్తం యుక్త్యాఽవఘాతతః.
ఆత్మానమంతరం శుద్ధం
వివిచ్యాత్తండులం యథా .. 16..

16. వేరగు కోశముల యుక్తిన తీయవలయు
వేరగు యూకను దంచి తీయునట్లు
ఆత్మయది లోపల శుద్ధముండు
బియ్యములోన తెల్లగ యుండునట్లు.

17. సదా సర్వగతోఽప్యాత్మా
న సర్వత్రావభాసతే.
బుద్ధావేవావభాసేత
స్వచ్ఛేషు ప్రతిబింబవత్ .. 17..

17. అన్నింట యెప్పుడుండునది యైన
ఆత్మయది యన్నింట వెలుగబోదు
బుద్ధియందె యది భాసించుచుండు
స్వచ్ఛమున ప్రతిబింబంబు రీతి.

18. దేహేంద్రియమనోబుద్ధి
ప్రకృతిభ్యో విలక్షణమ్.
తద్వృత్తిసాక్షిణం విద్యాద్
ఆత్మానం రాజవత్సదా .. 18..

18. దేహ యింద్రియములు మనము బుద్ధి
ప్రకృతి వీని నుండి విలక్షణమ్ము యదియ
వీని చేతలకు యది దాను సాక్షి గూడ
ఆత్మ రాజు తీరు యెపుడు తెలిసి చూడ.

19. వ్యాపృతేష్వింద్రియేష్వాత్మా
వ్యాపారీవావివేకినాం.
దృశ్యతేఽభ్రేషు ధావత్సు
ధావన్నివ యథా శశీ .. 19..

19. వ్యవహరించు యింద్రియములందు యాత్మ
వ్యాపారివలె యగుపడు యవివేకి కెపుడు
కదులుచుండు మేఘముల కదులునట్లు
కనిపించుచుండెడి వెన్నెల రేని విధము.

20. ఆత్మచైతన్యమాశ్రిత్య
దేహేంద్రియమనోధియః.
స్వక్రియార్థేషు వర్తంతే
సూర్యాలోకం యథా జనాః . 20..

20. ఆత్మ చైతన్యము నాశ్రయించి
దేహేంద్రియములు మనము బుద్ధి
తమ తమ పనులను చేయుచుండు
సూర్యకాంతి యందు జనుల రీతి.

21. దేహేంద్రియగుణాన్ కర్మాణి
అమలే సచ్చిదాత్మని.
అధ్యస్యంత్యవివేకేన
గగనే నీలతాదివత్ .. 21..

21. దేహేంద్రియ గుణ కర్మలన్ని
అమలమైన సచ్చిదాత్మ పైన
అంటించెదరు అవివేకులిలను
ఆకసమునకు నీలిరంగు పగిది.

22. అజ్ఞానాన్మానసోపాధేః
కర్తృత్వాదీని చాత్మని.
కల్ప్యంతేఽమ్బుగతే చంద్రే
చలనాది యథాంభసః . 22..

22. అజ్ఞానము వల్ల యుపాధియైన మనము
చేయు చేతలు యవి ఆత్మ వనుచు
కల్పించెదరు కదలెడి నీటియందు
కదులుచుండు చంద్రుడనెడు విధము.

23. రాగేచ్ఛాసుఖదుఃఖాది
బుద్ధౌ సత్యాం ప్రవర్తతే.
సుషుప్తౌ నాస్తి తన్నాశే
తస్మాద్బుద్ధేస్తు నాత్మనః .. 23..

23. రాగము యిష్టము సుఖము దుఃఖంబు
బుద్ధి నడచినపుడు ప్రవర్తిల్లుచుండు
సుషుప్తియందు ఇది లేదవి గూడ లేవు
కాన బుద్ధి వలన యవి ఆత్మవల్ల కావు.

24. ప్రకాశోఽర్కస్య తోయస్య
శైత్యమగ్నేర్యథోష్ణతా.
స్వభావః సచ్చిదానంద
నిత్యనిర్మలతాత్మనః .. 24..

24. సూర్యుని వెలుగు నీరు చల్లదనము
అగ్ని వేడి వీని స్వభావమ్ములట్లు
సచ్చిదానందము మరియు గూడ
నిత్య నిర్మలత ఆత్మ తీరు చూడ.

25. ఆత్మనః సచ్చిదంశశ్చ
బుద్ధేర్వృత్తిరితి ద్వయమ్.
సంయోజ్య చావివేకేన
జానామీతి ప్రవర్తతే .. 25..

25. ఆత్మ యొక్క సచ్చిదాంశ మరియు
బుద్ధివృత్తి యీ రెండు గూడ కలియ
యను కొనును యవివేకియైనవాడు
నేను దెలియుదుననుచు దాను.

26. ఆత్మనో విక్రియా నాస్తి
బుద్ధేర్బోధో న జాత్వితి.
జీవః సర్వమలం జ్ఞాత్వా
ద్రష్టేతి ముహ్యతి .. 26..

26. ఆత్మకు చేత లేమియును లేవు
బుద్ధికి బోధ యది లేనె లేదు
జీవము దానంత దెలియుననుచు
జ్ఞాత ద్రష్టనని మోహించుచుండు.

27. రజ్జుసర్పవదాత్మానం
జీవం జ్ఞాత్వా భయం వహేత్.
నాహం జీవః పరాత్మేతి
జ్ఞాతం చేన్నిర్భయో భవేత్ .. 27..

27. రజ్జు సర్పము యనెడు విధము
ఆత్మ జీవమనకలుగు భయము
జీవము కాదు నేనాత్మయనుచు
దెలియ నిర్భయమగుచునుండు.

28. ఆత్మావభాసయత్యేకో
బుద్ధ్యాదీనీంద్రియాణ్యపి.
దీపో ఘటాదివత్స్వాత్మా
జడైస్తైర్నావభాస్యతే .. 28..

28. ఆత్మ యొకటి వెలిగింప చేయు
బుద్ధియాది యింద్రియముల చూడ
దీపము మరి ప్రమిదలంబోలి
జడములివి దామె వెల్గింపలేవు.

29. స్వబోధే నాన్యబోధేచ్ఛా
బోధరూపతయాత్మనః.
న దీపస్యాన్యదీపేచ్ఛా
యథా స్వాత్మప్రకాశనే .. 29..

29. దనను దెలియ వేరు దెలివి యేల
దెలివి రూపమది దాను యాత్మ
దీపమును చూప వేరు దీపమేల
చూడ దానె వెల్గుచుండు నాత్మ.

30. నిషిధ్య నిఖిలోపాధీన్
నేతి నేతీతి వాక్యతః.
విద్యాద్దైక్యం మహావాక్యైః
జీవాత్మపరమాత్మనోః .. 30..

31. ఆవిద్యకం శరీరాది
దృశ్యం బుద్బుదవత్క్షరం.
ఏతద్విలక్షణం విద్యాద్
అహం బ్రహ్మేతి నిర్మలమ్ .. 31..

32. దేహాన్యత్వాన్న మే జన్మ
జరాకార్శ్యలయాదయః.
శబ్దాదివిషయైః సంగో
నిరింద్రియతయా న చ .. 32..

33. అమనస్త్వాన్న మే దుఃఖ
రాగద్వేషభయాదయః.
అప్రాణో హ్యమనాః శుభ్ర
ఇత్యాది శ్రుతిశాసనాత్ .. 33..

34. నిర్గుణో నిష్క్రియో నిత్యో
నిర్వికల్పో నిరంజనః.
నిర్వికారో నిరాకారో
నిత్యముక్తోఽస్మి నిర్మలః .. 34..

35. అహమాకాశవత్సర్వం
బహిరంతర్గతోఽచ్యుతః.
సదా సర్వసమః సిద్ధో
నిఃసంగో నిర్మలోఽచలః .. 35..

30. అన్ని యుపాధులను కావుకావు యనుచు
ఇది కాదు యిది కాదు యను మాట యరిసి
మహావాక్యముల వలన దెలియవలయు
జీవాత్మ పరమాత్మ యేకమ్ము యనుచు.

31. అవిద్య వరకు శరీరాది దృశ్యములు యెల్ల
బుద్బుదంబుల విధము క్షరములన్ని
వీని నుండి వేరని విద్యన దెలియవలయు
నేను బ్రహ్మ యిది నిర్మలమ్ము యనుచు.

32. శరీరము నుండి నేను వేరు కనుక
పుట్టు జ్వరము పాకుడు చావు లేవు నాకు
శబ్దాది విషయముల కలుపు గూడ లేదు
ఇంద్రియముల నుండి నేను వేరు గాన.

33. మనము దేహము నేను కాదు కనుక
దుఃఖ రాగ భయ ద్వేషములు లేవు
ప్రాణము మనము లేవు శుభ్రమ్ము నేను
ఇట్లు నా తీరు శ్రుతి శాసనమ్మువల్ల.

34. నిత్యము నిర్గుణమ్ము నిష్క్రియమ్ము
నిర్వికల్పమును నిర్వికారమ్ము
నిరాకారమును నిరంజనమ్ము
నిత్యయుక్తుడ నేను నిర్మలమ్ము.

35. ఆకాశము బోలి యన్నింట నేను
లోన వెలుపల నిండు దచ్యుతుండ
ఎప్పుడన్నియును సమము నాకు
శుద్ధు దసంగు డచలము నిర్మలుండ.

36. నిత్యశుద్ధవిముక్తైకమ్
అఖండానందమద్వయం.
సత్యం జ్ఞానమనంతం యత్
పరం బ్రహ్మాహమేవ తత్ .. 36..

36. నిత్యము శుద్ధము విముక్తుడ ఒక్కరుండ
అఖండము ఆనందము అద్వయుండ
సత్యము జ్ఞానము గూడ యనంతుండ
ఆ పరమ బ్రహ్మమును నేను యదియ.

37. ఏవం నిరంతరాభ్యస్తా
బ్రహ్మైవాస్మీతి వాసనా.
హరత్యవిద్యావిక్షేపాన్
రోగానివ రసాయనమ్ .. 37..

37. అట్లు నిరంతరాభ్యాసమ్ము వలన
బ్రహ్మ నేను యనెడి చింతనమ్ము
హరించు యవిద్యా విక్షేపమ్ము గూడ
మందువల్ల రోగము హరించునట్లు.

38. వివిక్తదేశ ఆసీనో
విరాగో విజితేంద్రియః.
భావయేదేకమాత్మానం
తమనంతమనన్యధీః .. 38..

38. వివిక్త దేశముల యాసీనుడగుచు
విరాగి జితేంద్రియుండు యగుచు
భావించు యొక దానిని ఆత్మ దాని
అనంతము అఖండ బుద్ధితోడ.

39. ఆత్మన్యేవాఖిలం దృశ్యం
ప్రవిలాప్య ధియా సుధీః.
భావయేదేకమాత్మానం
నిర్మలాకాశవత్ సదా .. 39..

39. ఆత్మయందె యన్ని దృశ్యములు
కలిపి బుద్ధిమానుడు బుద్ధితోడ
భావించు యొక దానిని ఆత్మ దాని
నిర్మలాకాశము పగిది యెపుడు.

40. రూపవర్ణాదికం సర్వం
విహాయ పరమార్థవిత్.
పరిపూర్ణచిదానంద
స్వరూపేణావతిష్ఠతే .. 40..

40. రూపము రంగు మొదలైనవన్ని
విడచి దాను పరమార్థ విదుడు
పరిపూర్ణము చిదానందమైన
స్వరూపము దాను యగుచుండు.

41. జ్ఞాతృజ్ఞానజ్ఞేయభేదః
పరే నాత్మని విద్యతే.
చిదానందైకరూపత్వాత్
దీప్యతే స్వయమేవ తత్ .. 41..

41. జ్ఞాత జ్ఞానము జ్ఞేయ భేదములు
లేవు పరమయాత్మ యందు
చిదానందైక రూపమ్ము వలన
తనయంత దానె వెలుగుచుండు.

42. ఏవమాత్మారణౌ ధ్యాన
మథనే సతతం కృతే.
ఉదితావగతిర్జ్వాలా
సర్వాజ్ఞానేంధనం దహేత్ .. 42..

42. అట్లు యాత్మ యరణి యందు
ధ్యాన మాధనమ్మెప్పుడు చేయ
అందు జనియించు జ్ఞానజ్వాల
అజ్ఞానంధస్సును కాల్చివేయు.

43. అరుణేనేవ బోధేన
పూర్వం సంతమసే హృతే.
తత ఆవిర్భవేదాత్మా
స్వయమేవాంశుమానివ .. 43..

43. అరుణవలె జ్ఞానమ్ము వలన
మొదలె చీకటి చెదురు కాగ
అపుడు దానుదయించు నాత్మ
స్వయము యంశుమాను రీతి.

44. ఆత్మా తు సతతం ప్రాప్తోఽపి
అప్రాప్తవదవిద్యయా.
తన్నాశే ప్రాప్తవద్భాతి
స్వకంఠాభరణం యథా .. 44..

44. ఆత్మ యెప్పుడును దొరికియుండు
దొరకలేదనిపించు యవిద్యవల్ల
అది నాశామైనంత దొరుకు మరల
మెడ యందె దొరికిన గొలుసు తీరు.

45. స్థాణౌ పురుషవద్భ్రాంత్యా
కృతా బ్రహ్మణి జీవతా.
జీవస్య తాత్త్వికే రూపే
తస్మిన్ దృష్టే నివర్తతే .. 45..

45. మాను మనిషియగు భ్రాంతి వల్ల
జీవ మనిపించును బ్రహ్మయట్లె
జీవము యొక్క నిజరూపమ్ము చూడ
జీవరూపము యది మాసిపోవు.

46. తత్త్వస్వరూపానుభవాద్
ఉత్పన్నం జ్ఞానమంజసా.
అహం మమేతి చాజ్ఞానం
బాధతే దిగ్భ్రమాదివత్ .. 46..

46. తత్వ స్వరూపమ్మనుభవమ్ము యైన
వెనువెంటనె జ్ఞానముత్పన్నమగును
నేను నాదియను యజ్ఞానమ్మునంత
దిగ్భ్రమను వలె యది వదులగొట్టు.

47. సమ్యగ్విజ్ఞానవాన్ యోగీ
స్వాత్మన్యేవాఖిలం జగత్.
ఏకం చ సర్వమాత్మానమీక్షతే
జ్ఞానచక్షుషా .. 47..

47. విజ్ఞానవంతుడైన యోగి సరిగ
తన యాత్మయందు జగములన్ని
తన యాత్మయె యన్ని యనుచు
ఈక్షించు జ్ఞాన చక్షుతోడ.

48. ఆత్మైవేదం జగత్సర్వమ్
ఆత్మనోऽన్యన్న విద్యతే.
మృదో యద్వద్ఘటాదీని
స్వాత్మానం సర్వమీక్షతే .. 48..

48. ఆత్మయె యీ జగము సర్వమ్ము
ఆత్మ లేక మరి వేరేది లేదు
మట్టిగాక కుండ లేమి యగును
అన్ని చూచువానికి ఆత్మయట్లు.

49. జీవన్ముక్తస్తు తద్విద్వాన్
పూర్వోపాధిగుణాంస్త్యజేత్.
సచ్చిదానందరూపత్వాత్
భవేద్భ్రమరకీటవత్ .. 49..

49. జీవన్ముక్తుడైన విద్వాని దాను
పూర్వోపాధి గుణములను వీడు
సచ్చిదానంద స్వరూపమ్ము యగును
పురుగు తుమ్మెద యగుచుండు రీతి.

50. తీర్త్వా మోహార్ణవం హత్వా
రాగద్వేషాదిరాక్షసాన్.
యోగీ శాంతిసమాయుక్త
ఆత్మారామో విరాజతే .. 50..

50. మోహసముద్రమును దాటివేసి
రాగద్వేషములను రాక్షసుల చంపి
యోగి శాంతిని గూడి యుక్తుడగుచు
ఆత్మారాముడై విరాజిల్లుచుండు.

51. బాహ్యానిత్యసుఖాసక్తిం
హిత్వాత్మసుఖనిర్వృతః.
ఘటస్థదీపవత్స్వస్థః
స్వాంతరేవ ప్రకాశతే .. 51..

51. వెలుపలి యనిత్య సుఖాసక్తులన్ని
ఆత్మసుఖమందు నివృత్తి చేసి
గూటి యందు వెలుగు దీపంబు రీతి
తనలోనె దా ప్రకాశించుచుండు.

52. ఉపాధిస్థోऽపి తద్ధర్మైః
అలిప్తో వ్యోమవన్మునిః.
సర్వవిన్మూఢవత్తిష్ఠేద్
అసక్తో వాయువచ్చరేత్ .. 52..

52. ఉపాదిస్థమైనను వాని ధర్మంబులెపుడు
అంటుకొనదు ముని వ్యోమమ్ము పగిది
సర్వవిదుడు యుండు దాను మూఢు రీతి
ఆసక్తి లేక కదలుచుండును గాలిబోలి.

53. ఉపాధివిలయాద్విష్ణౌ
నిర్విశేషం విశేన్మునిః.
జలే జలం వియద్వ్యోమ్ని
తేజస్తేజసి వా యథా .. 53..

53. ఉపాధి యంతమైనంత విష్ణువందు
మిగులు లేక ముని కలియుచుండు
నీరు నీరునందు వెలుగు వెలుగునందు
ఆకస మాకసమందు కలియు రీతి.

54. యల్లాభాన్నాపరో లాభో
యత్సుఖాన్నాపరం సుఖమ్.
యజ్జ్ఞానాన్నాపరం జ్ఞానం
తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 54..

55. యద్దృష్ట్వా నాపరం దృశ్యం
యద్భూత్వా న పునర్భవః.
యజ్జ్ఞాత్వా నాపరం జ్ఞేయం
తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 55..

56. తిర్యగూర్ధ్వమధః పూర్ణం
సచ్చిదానందమద్వయం.
అనంతం నిత్యమేకం
యత్తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 56..

57. అతద్వ్యావృత్తిరూపేణ
వేదాంతైర్లక్ష్యతేఽద్వయమ్.
అఖండానందమేకం యత్
తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 57..

58. అఖండానందరూపస్య
తస్యానందలవాశ్రితాః.
బ్రహ్మాద్యాస్తారతమ్యేన
భవంత్యానందినోఽఖిలాః .. 58..

59. తద్యుక్తమఖిలం వస్తు
వ్యవహారస్తదన్వితః.
తస్మాత్సర్వగతం బ్రహ్మ
క్షీరే సర్పిరివాఖిలే .. 59..

54. ఏ లాభాముకన్న వేరు లాభమ్ము లేదు
ఏ సుఖముకన్న వేరు సుఖము లేదు
ఏ జ్ఞానముకన్న వేరు జ్ఞానమ్ము లేదు
అది బ్రహ్మమని యవధరించవలయు.

55. యేది చూచిన వేరు చూపులేదు
యేదియైన వేరుయగుటయే లేదు
యేది దెలియ వేరు దెలియ లేదు
అది బ్రహ్మమని యవధరించవలయు.

56. అన్ని వైపుల మీద కింద నిండునేది
సచ్చిదానంద మద్వయమైనదేది
అనంతము నిత్యము యేకమైనదేది
అది బ్రహ్మమని యవధరించవలయు.

57. ఇది కాదిది కాదని వెదుకదగును యేది
వేదాంత లక్ష్యము అద్వయమునైనదేది
అఖండానందము యేకము యైనదేది
అది బ్రహ్మమని యవధరించవలయు.

58. అఖండానంద రూపమ్ము యొక్క
ఆనందమును కొంచెమాశ్రాయించి
బ్రహ్మాదులు దమదమ కందినంత
ఆనందము అందరు అందుచుంద్రు.

59. దానిచే యుక్తమగు వస్తువులు యన్ని
దానివలన యగు వ్యవహారమ్ములన్ని
అన్నింటను యంతట చేరి యుండు బ్రహ్మ
పాలయందు నవనీతమ్ము విధము.

60. అనణ్వస్థూలమహ్రస్వమ్
అదీర్ఘమజమవ్యయమ్.
అరూపగుణవర్ణాఖ్యం
తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 60..

60. సూక్ష్మమ్ము గాదు స్థూలమ్ము గాదు హ్రస్వమ్ము గాదు
దీర్ఘమ్ము గాదు పుట్టుకలేదు తగ్గింపు లేదు
రూపము రంగు గుణము పేర్లు గూడ లేవు
అది బ్రహ్మ యనుచు యవధరించవలయు.

61. యద్భాసా భాస్యతేఽర్కాది
భాస్యైర్యత్తు న భాస్యతే.
యేన సర్వమిదం భాతి
తద్బ్రహ్మేత్యవధారయేత్ .. 61..

61. దేని వెలుగు వల్ల సూర్యాదులు వెలుగుచుండ్రు
యేది వాని వెలుగు వలన వెలిగింపు గాదు
దేని వలన యిది యంతయు వెలుగుచుండు
అది బ్రహ్మమని యవధరించవలయు.

62. స్వయమంతర్బహిర్వ్యాప్య
భాసయన్నఖిలం జగత్.
బ్రహ్మ ప్రకాశతే వహ్ని
ప్రతప్తాయసపిండవత్ .. 62..

62. దానె లోపల వెలుపల వ్యాపించియుండి
యేది వాని వెలుగు వలన వెలిగింపు గాదు
దేని వలన యిది యంతయు వెలుగుచుండు
అగ్గి మండుచుండు ఉక్కుగుండు నెట్లు.

63. జగద్విలక్షణం బ్రహ్మ
బ్రహ్మణోఽన్యన్న కించన.
బ్రహ్మాన్యద్భాతి చేన్మిథ్యా
యథా మరుమరీచికా .. 63..

63. బ్రహ్మ జగములకన్న వేరు
బ్రహ్మ లేక వేరు ఏమి లేదు
బ్రహ్మకన్న వేరు కన్పించునేది
మిథ్యయది యెండమావిబోలి.

64. దృశ్యతే శ్రూయతే యద్యద్
బ్రహ్మణోఽన్యన్న తద్భవేత్.
తత్త్వజ్ఞానాచ్చ తద్బ్రహ్మ
సచ్చిదానందమద్వయం .. 64..

64. కనిపించు వినిపించువన్నియును గూడ
బ్రహ్మకన్న వేరుయై యవి యుండబోవు
తత్వజ్ఞానమ్ము వలన దెలియుచుండు
ఆ బ్రహ్మ సచ్చిదానంద మద్వయమ్ము

65. సర్వగం సచ్చిదాత్మానం
జ్ఞానచక్షుర్నిరీక్షతే.
అజ్ఞానచక్షుర్నేక్షేత
భాస్వంతం భానుమంధవత్ .. 65..

65. అన్ని చోట్ల నుండు సచ్చిదాత్మ దాని
జ్ఞాన చక్షువు నిరీక్షించుచుండు
అజ్ఞాన చక్షువు దాని చూడలేదు
గ్రుడ్డి వానికి వెలిగెడి భాను రీతి.

66. శ్రవణాదిభిరుద్దీప్త
జ్ఞానాగ్నిపరితాపితః.
జీవః సర్వమలాన్ముక్తః
స్వర్ణవద్ద్యోతతే స్వయం .. 66..

66. వినుట వలన ముట్టించబడిన
జ్ఞానాగ్ని యందు కరిగించబడుచు
జీవి సర్వ మలినముల ముక్తి చెందు
పుతము పెట్టిన బంగారు బోలె వెల్గు.

67. హృదాకాశోదితో హ్యాత్మా
బోధభానుస్తమోఽపహృత్.
సర్వవ్యాపీ సర్వధారీ భాతి
భాసయతేఽఖిలం .. 67..

67. హృదయాకాశామందు యుదయించు యాత్మ
బోధమానుడై చీకటిని పారద్రోలు
సర్వవ్యాప్తము సర్వాధారమ్ము యగుచు
వెలుగుచుండునంత వెలిగించుచుండు.

68. దిగ్దేశకాలాద్యనపేక్ష్య సర్వగం
శీతాదిహృన్నిత్యసుఖం నిరంజనమ్.
యః స్వాత్మతీర్థం భజతే వినిష్క్రియః
స సర్వవిత్సర్వగతోఽమృతో భవేత్ .. 68..

68. దిక్కు దేశము కాలమ్ములేక సర్వగంబైన దాని
శీతాదుల మాపుచేయు దాని నిరంజనమైన దాని
యెవడు తన యాత్మ తీర్థమున భజియించునన్ని వీడి
అతడు సర్వ విదుడు సర్వగతుడమృతంబగును.

.. ఇతి శంకరాచార్యవిరచిత ఆత్మబోధః సమాప్తః ..

ఇట్లు శ్రీమత్ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య భగవత్పాద కృత ఆత్మబోధ సంపన్నము.

ఓం తత్ సత్